


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 67 | ది. 12-6-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 67 | Date : 12-6-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


## రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

# అదే కూటమి ప్రభుత్వ విజయం

స్వాగతం

సుస్వాగతం



ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అద్భుత సంక్షేమాన్ని అందిస్తూ, సాటిలేని అభివృద్ధిని సాధిస్తూ
ప్రజారంజక పాలన అందిస్తున్న మన కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ...

# భారీ బహిరంగ సభ

గౌII ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**

గౌII ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి
**శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు**

గౌII ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటి శాఖామాత్యులు
**శ్రీ నారా లోకేష్ గారు**

భాజపా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు
**శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారు**

స్థలం : దామినేడు గ్రామం, తిరుపతి | తేదీ : జూన్ 12, 2026 | సమయం : 11:00 గంటలకు

## రెండేళ్లుగా పేదల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- రెండేళ్లలో రూ.65,000 కోట్లకు పైగా పింఛన్ల పంపిణీ (ఎన్టీఆర్ భరోసా పింఛన్లు)
- ఆడపడుచులకు 4.26 కోట్ల ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు
- 23+ లక్షల కోట్ల పెట్టుబడులు... 21+ లక్షల ఉద్యోగ అవకాశాలు
- 269 అన్న క్యాంటీన్లు 9.71 కోట్ల భోజనాలు (అన్న క్యాంటీన్)
- 2 లక్షల బంగారు కుటుంబాలకు మార్గదర్శులు (P4)
- 2.90 లక్షల మంది ఆటో, టాక్సీ డ్రైవర్లకు రూ.436 కోట్ల పంపిణీ (ఆటోడ్రైవర్ల సేవలో)
- Mega DSC ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ, 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకాలు పూర్తి
- తల్లికి వందనం: 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు
- అన్నదాత సుఖీభవ: 46 లక్షల అన్నదాతలకు రూ.8,985 కోట్లు
- మత్స్యకారుల సేవలో: 1.25 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.250 కోట్లు
- మన ఇల్లు మన గౌరవం: 5 లక్షల ఇళ్ల పంపిణీ
- స్త్రీ శక్తి: 71 కోట్ల ఉచిత ప్రయాణాలు
- దివ్యాంగ శక్తి: 31 లక్షల ఉచిత ప్రయాణాలు
- చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్




**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం... తిరుగులేని సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్నాం**

## మోడల్ ప్రాథమిక పాఠశాలలను కనీసం మూడు సంవత్సరాలు హేతుబద్ధీకరణ లేకుండా కొనసాగించాలి

● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్

**విజయవాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యమైన ప్రాథమిక విద్య అందించడం, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని అందుబాటులో ఉంచడం వంటి లక్ష్యాలతో మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అయితే మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు ఒక కొత్త విద్యా సంస్కరణ కావడంతో తల్లిదండ్రులు, గ్రామీణ ప్రజల్లో పూర్తి అవగాహన ఏర్పడటానికి కొంత సమయం అవసరమని తెలిపారు. కొత్త విధానాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి మరియు విద్యార్థుల నమోదు ఆశించిన స్థాయికి చేరుకోవడానికి కనీసం కొన్ని సంవత్సరాలు పడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నమోదును మాత్రమే ప్రాతిపదికగా తీసుకొని మోడల్ ప్రాథమిక పాఠశాలలను తిరిగి బేసిక్ ప్రాథమిక పాఠశాలలుగా మార్చడం లేదా హేతుబద్ధీకరణ చేయడం జరిగితే, ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు నెరవేరకపోవడమే కాకుండా విద్యార్థులు నాణ్యమైన విద్యా అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల తల్లిదండ్రుల్లో కూడా అనిశ్చితి ఏర్పడి భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్ని మోడల్ ప్రాథమిక పాఠశాలలను కనీసం మూడు విద్యా సంవత్సరాల పాటు హేతుబద్ధీకరణ లేదా డౌన్‌గ్రేడేషన్ లేకుండా కొనసాగిస్తూ, అవసరమైన ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలను కల్పించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.ప్రభుత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి మోడల్ ప్రాథమిక పాఠశాలల వ్యవస్థకు స్థిరత్వాన్ని కల్పించాలని సంఘం నాయకులు కోరారు.

## మంగళసూత్ర ప్రధానం

### వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి



**విస్సన్నపేట,జూన్ 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పేదలైన రాయపూడి సత్యం దంపతుల వివాహ మహోత్సవ ఉత్సవ కార్యక్రమం నకు మంగళసూత్ర ప్రధానాన్ని వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి పుణ్య స్త్రీ చైతుల మీదగా అందించారు.

## విడతల వారీగా లక్ష్మీ ఫౌండేషన్ సంయుక్త వైద్య సేవలు



**విసన్నపేట,జూన్ 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో విస్సన్నపేట లయన్స్ క్లబ్,లక్ష్మీ ఫౌండేషన్ హాస్పటల్ విజయవాడ సంయుక్త సౌజన్యంతో ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది. షుగర్, బిపి ఐ సెకప్, ఈఎన్ టి తదితర పరీక్షలు నిర్వహించి సలహాలు మందులు కంటి వైద్యానికి సంబంధించి కళ్ళజోళ్ళు అందించారు. లక్ష్మీ ఫౌండేషన్ ఆపరేషన్ హెడ్ అబ్బూరి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో లక్ష్మి ఫౌండేషన్ హాస్పటల్ ఆధ్వర్యంలో కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని లక్షలు ఖర్చు అయ్యే వైద్యాన్ని వందల రూపాయలకే ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. తమ వద్ద లేని వైద్యాన్ని సైతం రాష్ట్రంలో ఉన్న తమ బ్రాంచ్ ల ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, మేడ శ్రీనివాసరావు పల్లెపాకే లక్ష్మయ్య, ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాసరావు, కట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి వినతి



**కాకినాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** జిల్లా పరిధిలో ఉన్న వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ హరేందిరా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూన్ నాయకులు మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎన్‌ఓలు, ఎఫ్ఎన్‌ఓలు, నాలుగో తరగతి ఉద్యోగులను పడకల సంఖ్య ప్రకారం నియమించాలన్నారు. తగ్గించాలని, ఆప్కాస్ ద్వారా నియమితులైన వారికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా సెలవులు వర్తింప జేయాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ బేసిస్ ఉద్యోగుల్లో చేర్చడంతో పాటు ఇన్ సర్వీస్ ల్యాబ్ అటెండెంట్లకు ల్యాబ్ టెక్నీషియన్ గా ప్రమోషన్ కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఆర్ఎంసిలో ఖాళీగా ఉన్న పోస్టులతో భర్తీ చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు చెల్లించాలనీ, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఫార్మసీ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషియన్ / ల్యాబ్ అటెండెంట్ లను క్రమబద్ధీకరించాలని కోరారు. ఫార్మాసి, ల్యాబ్ నర్సింగ్ విభాగాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలనీ కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ప్రతినెల రెండవ శుక్రవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించాలని, అత్యవసర భాగాల్లో పని చేసేందుకు ట్రమా కేర్ సిబ్బంది నియామకం, జిజిహెచ్లో ఖాళీగా ఉన్న రేడియోగ్రాఫర్ పోస్టును భర్తీ చేయాలన్నారు. జిజిహెచ్లో రేడియోగ్రాఫర్ రేడియో థెరపీ టెక్నీషియన్స్ , సి ఏ ఆర్ ఎం టెక్నీషియన్ పోస్టులను బెడ్ స్ట్రెంత్ ప్రకారం నియమించాలని, కోబాల్ట్ తెరఫీ యూనిట్లో నలుగురు రేడియో తెరఫీ టెక్నీషియన్లు నియమించాలని విజ్ఞప్తి చేశారు. డిఏ పాత బకాయిలతో పాటు, ఖాతాలో జిపిఎఫ్ జమ చేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుడ్డిగ స్వామిబాబు, జిజిహెచ్ కాకినాడ శాఖ అధ్యక్షులు కట్టిమేను మోహన్ రావు, జిల్లా అధ్యక్షురాలు ఎ.పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షులు ఈ.కుమారస్వామి, జిల్లాకోశాధికారి టి.రాణి, కమిటీ సభ్యులు ఎస్.రాజబాబు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ ఆదేశాల మేరకు ఆర్వో ప్లాంట్ల ప్రక్షాళన

● పలు గ్రామాల్లో ఆర్వో ప్లాంట్ల ఫిల్టర్ల మార్పు



**గన్నవరం,జూన్ 11 (వార్తాప్రభ) :** నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆర్వో ప్లాంట్ల ప్రక్షాళనకు నడుం బిగించారు. ఆయన ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీరు అందిస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్ లు పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు నోచుకున్నాయి. తాగునీటిలో నాణ్యత లోపం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున గన్నవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు వాటర్ ప్లాంట్లను తనిఖీలు చేసి ప్రజలకు నిర్దేశిత ప్రమాణాల మేరకు సురక్షిత తగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు 10 రోజుల క్రితం అధికారులు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రంగంలో హుటాహుటిన దిగిన అధికారులు గన్నవరం మండలంలోని 36 ప్రయివేటు, 15 గ్రామపంచాయతీ, ఉంగుటూరు మండలంలోని 22 ప్రయివేటు, 6 పంచాయతీ, బాపులపాడు మండలంలోని 23 ప్రయివేటు, 16 పంచాయతీ, వెరసి మూడు మండలాల్లోని మొత్తం 118 ఆరో ప్లాంట్లో తనిఖీ చేసి ఈ ప్లాంట్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న నీటి నమూనాలు సేకరించి ల్యాబుల్లో నాణ్యత పరీక్షలు చేయించారు. వీటిలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నడుస్తున్న ఉంగుటూరు మండలం నారయ్యఅప్పారావుపేట, వెల్దిపాడు ఆరో ప్లాంట్లు, గన్నవరం, గోపవరం గూడెం, బాపులపాడు మండలం కే. సీతారాంపురం, ఓగిరాల రంగన్నగూడెం గ్రామాల్లోని ఆర్వోప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు నిర్దేశిత ప్రమాణాల మేరకు లేకపోవడంతో ఈ వాటర్ ప్లాంట్లలో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి ఫిల్టర్లు మార్చి కొత్త ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. మూడు మండలాల్లోని ప్రైవేట్ ప్లాంట్ల నిర్వాహకులు ఎమ్మెల్యే తనిఖీలకు ఆదేశించినట్లు తెలిసిన వెంటనే తమ ప్లాంట్లకు మరమ్మతులు నిర్వహించి అన్ని సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మూడు మండలాల్లోని 118 ఆర్వో ప్లాంట్లలోనూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు నివేదిక అందచేశారు. ప్రతి మూడు నెలలకు ఆర్వో ప్లాంట్లను తనిఖీ చేసి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని యార్లగడ్డ ఆదేశించారు. సురక్షిత తాగునీరు అందించేదుకు చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావ్ కు ప్రజల కృతజ్ఞతలు తెలిపారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం




**హనుమాన్ జంక్షన్,జూన్ 11 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్, విజయవాడ రోడ్డు శివారులోని వంగల వారి శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు, యార్లగడ్డ వెంకట్రావు ఆదేశానుసారం బాపులపాడు మండల టీడీపి అధ్యక్షులు, దయాల రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపి రాష్ట్ర కార్యదర్శి, గన్నవరం నియోజకవర్గ టీడీపి పరిశీలకురాలు, ఆకుల జయసత్య, టీడీపి రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు నియోజకవర్గ టీడీపీ పరిశీలకురాలు, మూల్పూరి సాయి కళ్యాణి, టీడీపి రాష్ట్ర నాయకులు, దొంతు చిన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూన్ 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్)పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో అర్హులైన ఓటర్లందరినీ చేర్పించాలని, అలాగే డూప్లికేట్ మరియు మరణించిన ఓటర్ల వివరాలను జాబితా నుండి తొలగించాలని సూచించారు. క్లస్టర్, యూనిట్ ప్రతినిధులు ఇళ్లకు వెళ్లి ఓటరు జాబితాను నిశితంగా పరిశీలిస్తూ, బీఎల్ఏలతో సమన్వయం చేసుకుని అత్యంత పారదర్శకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీకి బలమైన బూత్ కమిటీలే అసలైన పునాదులని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ముందుగా, టీడీపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం నటసింహం, టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు, బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు, నందమూరి బాలకృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి బాలయ్య బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం, ఇటీవల టీడీపి రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్సులుగా నూతనంగా నియమితులైన ఆకుల జయసత్య ని, మూల్పూరి సాయి కళ్యాణి ని శాలువాతో సత్కరించి, పూల బొకేను అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే, ఇటీవల బాపులపాడు మండల పరిధిలో హైబ్రిడ్ మహానాడును సమర్థవంతంగా నిర్వహించిన క్లస్టర్ ఇంచార్జ్‌లు కలపాల కుమారు ని, చిన్నాల లక్ష్మీనారాయణ ని, కొమ్మారెడ్డి రాజేష్ ని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో బాపులపాడు మండలంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, ముఖ్యనేతలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, వివిధ అనుబంధ సంఘాల నేతలు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీఈవో చే సిసి ఈ గ్రేడింగ్ సబ్జెక్ట్ రిజిస్టర్ ఆవిష్కరణ



**అమలాపురం,జూన్ 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ రూపొందించిన సి సి ఇ గ్రేడింగ్ సబ్జెక్టు వైజ్ రిజిస్టర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ రిజిస్టర్ ఉపాధ్యాయుల అందరికీ చాలా ఉపయోగపడుతుందని నాలుగు ఫార్మేట్లు మార్కులు వేయడానికి మరియు ఎస్.ఏ 1, ఎస్.ఏ 2 మార్కులు వేయడానికి ఉపయోగపడుతుందని ఈ పర్సనల్ మార్క్ రిజిస్టర్ ను రూపొందించిన ఏపీటీఎఫ్ 1938 జిల్లా యూనిట్ కి అభినందనలు తెలియజేశారు అంతేకాకుండా బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని చాలా చక్కగా నిర్వహించి ఎన్రోల్మెంట్ డ్రైవ్ ని నిర్వహించిన ఏపీటీఎఫ్ అభినందిస్తున్నానని ఆయన తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ మునేశ్వర మాట్లాడుతూ ఈ పి.ఎం. ఆర్. సబ్జెక్టును బోధిస్తున్న ప్రతీ ఉపాధ్యాయునికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. జిల్లా గౌరవ సలహాదారుడు ఎమ్.బాలయోగి మాట్లాడుతూ జిల్లా శాఖ ఇంతటి మంచికార్యకమాన్ని ఉపాధ్యాయులకు ఉపయోగపడే పి. ఎమ్.ఆర్.ని తక్కువసమయంలో స్కూల్ తెరిచిన రోజునే ఇవ్వడానికి కృషిచేసి జిల్లా విద్యాశాఖ అధికారిచే పాఠశాల తెరిచే ముందురోజే ఆవిష్కరింపచేయడం మంచి శుభపరిణామం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మడికి నాగభూషణం, స్టేట్ కౌన్సిలర్ జీవివి సత్యనారాయణ గౌరవ సలహాదారు ఎం బాలయోగి, అసోసియేట్ ప్రెసిడెంట్ బి రామయ్య చౌదరి, అడిషనల్ సెక్రటరీ జి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎన్ వి రమణ, ఎం రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కుంచే వెంకటేశ్వరరావు, ఎన్ సత్యనారాయణ, పీతల రాంబాబు, పి మోహన్ రావు, ఎన్ తారక రామారావు, కె రత్నరాజు, ఏ శ్రీనివాసరావు, సిద్ధాంతపు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థికి ఆర్థిక సహాయం


● హనుమాన్ జంక్షన్ లో అమ్మిశెట్టి ప్రతాప్ జన్మదిన వేడుకలు





**హనుమాన్ జంక్షన్,జూన్ 11 (వార్తాప్రభ) :** సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ రాణావెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అమ్మిశెట్టి ప్రతాప్ జన్మదిన వేడుకలు హనుమాన్ జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా 5,000 వేల రూపాయలు విద్యా సహాయాన్ని హనుమాన్ జంక్షన్ ఎస్ఐ ఎం. శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం నిరుపేదలు,వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని రాణా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర సాంబశివరాయల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మిశెట్టి ప్రతాప్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, యువత,సామాజిక కార్యకర్తలు, రాణావెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యా సహాయం మరియు అన్నదాన కార్యక్రమాల నిర్వహణను ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో అంబళ్ళ వెంకట రంగారావు, బొల్లెద్దు భాగ్యరాజు, యడవల్లి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## రంగయ్య అప్పారావుపేటలో ఘనంగా శ్రీరామ నామ పారాయణం ప్రారంభం




**హనుమాన్ జంక్షన్,జూన్ 11 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో "శ్రీరామ జయరామ జయ జయ రామ" ఏకనామ పారాయణం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి సుకన్య మాట్లాడుతూ, ఏడు రోజుల పాటు నిరంతరంగా ఏకనామ పారాయణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గత రెండు నెలల కాలంలో 30 రోజుల పాటు హనుమాన్ చాలీసా పారాయణాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రంగయ్య అప్పారావుపేట గ్రామంతో పాటు రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. శ్రీరామ నామ స్మరణ ద్వారా మనశ్శాంతి, ఆధ్యాత్మిక చైతన్యం, సామాజిక ఐక్యత పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రామకృష్ణ, దొడ్డపనేని సుశీల, కొల్లిపర రత్న మాణిక్యం, లింగం జ్యోతి, పరుచూరి వెంకట సుబ్బమ్మ, కొల్లిపర శివ నాగేశ్వరమ్మ, పొట్లూరి నాగమల్లేశ్వరి, మసిముక్కు లతా మంగేష్కరి, నల్లిబోయిన ఈశ్వరమ్మ, కొమ్మినేని విజయలక్ష్మి, దొడ్డపనేని భారతీ లక్ష్మి, నగుళ్ళ అన్నపూర్ణ తదితరులు పాల్గొని శ్రీరామ నామ సంకీర్తనలో పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ డెటికేటెడ్ కమిషన్ చైర్మన్ కు స్వాగతం పలికిన కలెక్టర్



**ఏలూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** జిల్లా పర్యటనలో భాగంగా ఏలూరు విచ్చేసిన రాష్ట్ర బిసి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఘనంగా స్వాగతం పలికారు. ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలుకు గురువారం విచ్చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా కు కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. కమిషన్ కార్యదర్శి చంద్రశేఖర రాజు, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ మల్లికార్జునరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన



**తిరువూరు,జూన్ 11 (వార్తాప్రభ) :** తిరువూరు పోలీస్ వారి ఆధ్వర్యములో విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మరియు ఉచిత వైద్య శిబిరంఈ రోజు తిరువూరులోని వాహిని కళాశాల ప్రాంగణంలో కళాశాలలు మరియు పాఠశాలల బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం మరియు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రూరల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ బి. లక్ష్మీనారాయణ, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివరాం గౌడ్ గారు వాహనాల ఫిట్‌నెస్, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వైద్యులు డా. వి. చెన్నారెడ్డి గారు మరియు డా. సందీప్ కుమార్ గారు డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సంబంధిత సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు వాహిని ఇంజినీరింగ్ కళాశాల, శ్రీ చైతన్య, నారాయణ, శ్రీనిధి విద్యాసంస్థలు, గంపలగూడెం శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల, కంభంపాడు హోలీ క్రైస్ట్ విద్యాసంస్థలకు చెందిన బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు. వాహిని కళాశాల చైర్మన్ శ్రీ పి. వెంకటేశ్వరరావు గారు కార్యక్రమం నిర్వహణకు అవసరమైన సహకారం అందించి, విద్యాసంస్థల తరఫున తమ పూర్తి మద్దతు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు, బస్సు డ్రైవర్లు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దశ దిశలా ఆయన ఘనకీర్తులు గగన కుసుమాలైన వేళ



**విస్సన్నపేట,జూన్ 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సామాన్య రైతు కుటుంబం నుండి ల్యాండ్ లార్డ్ ఎత్తుకు ఎదిగి దానశీలిగా పేరు తెచ్చుకున్న కేఎంఆర్ ఆయన సతీమణి సుశీల విగ్రహాలను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు పెనుగొండ సుబ్బారాయుడు ఆవిష్కరించారు. కేఎంఆర్ అండ్ ఎమ్మెస్సార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కెఎంఆర్ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వీటితోపాటు పలు గుప్తదానాలకు తమ ముద్ర వేసిన కుటుంబం గా తిరువూరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ దివంగత కుక్కడపు మోహనరావు పేరు తెచ్చుకున్నారు. ఆయన కుమారుడు నేడు వైభవ్ జ్యూయలరీ అధినేతగా తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ గా కుక్కడపు వెంకట నాగేశ్వరరావు కుమారుడు హేమంత్ లు సేవలందిస్తున్నారు. దివంగత కేఎంఆర్ సతీమణి సుశీల సంవత్సరీకం సందర్భంగా ఆ పుణ్య దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు.

## రైతులకు బయోచార్ ఎరువు ప్రాముఖ్యతపై అవగాహన



**ఏలూరు/నూజివీడు,జూన్ 11 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం కొండపర్వ గ్రామం లో గురువారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్ రైతులకు బయోచార్ ఎరువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట అవశేషాలు కలప మరియు ఇతర జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ పరిస్థితుల్లో తయారు చేసే బయోచార్ భూసారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.బయోచార్ వినియోగం ద్వారా నేలలో గాలి ప్రసరణ, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుపడటంతో పాటు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు వృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. అలాగే జీవామృతం, కంపోస్ట్ లేదా పశువుల ఎరువులతో కలిపి ఉపయోగించి నప్పుడు పోషకాలను ఎక్కువకాలం నిల్వ ఉంచి పంటల ఎదుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. బయోచార్ వాడకం వల్ల వేర్ల అభివృద్ధి, పోషకాలు వినియోగ సామర్థ్యం, కరువు పరిస్థితులను తట్టుకునే శక్తి పెరిగి, వరి, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు మరియు పండ్ల తోటలలో దీర్ఘకాలిక భూసారాన్ని పెంపొందించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్‌చార్జి ఎన్ఎఫ్ఏ సి.హెచ్. పద్మనాభం, గ్రామ రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 67 | ది. 12-6-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 67 | Date : 12-6-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


### నీతి ఆయోగ్ భేటీలో 'స్వర్ణాంధ్ర @ 2047' విజన్

# సీఎం చంద్రబాబు కీలక ప్రజంటేషన్

- 'నీతి ఆయోగ్ సమావేశంలో 'స్వర్ణాంధ్ర @ 2047' విజన్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- మానవ వనరుల ఆధారిత అభివృద్ధి, టెక్నాలజీ పాలనపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడి
- గత రెండేళ్లలో రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించామని స్పష్టం
- ప్రోత్సాహకాల పోటీ కాకుండా సుస్థిర అభివృద్ధిపై రాష్ట్రాలు దృష్టి పెట్టాలని పిలుపు
- రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గుదలపై జాతీయ స్థాయిలో దృష్టి సారించాలని విజ్ఞప్తి




**న్యూఢిల్లీ,జూన్ 11 (వార్తాప్రభ) :** ఢిల్లీ వేదికగా జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రణాళికను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ 'వికసిత భారత @2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర @ 2047' విజన్‌ను ఆయన సభ్యుల ముందుంచారు. ఈ విజన్ ద్వారా రాష్ట్రాన్ని సంపన్న, సమ్మిళిత, ప్రపంచ పోటీతత్వ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు. మానవ వనరుల ఆధారిత అభివృద్ధి నమూనాను అమలు చేస్తామని చంద్రబాబు వివరించారు. దీని ద్వారా సంపూర్ణ పేదరిక నిర్మూలన, భారీ ఎత్తున ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, జల, ఇంధన భద్రత కల్పించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు. వ్యవసాయ-టెక్, లాజిస్టిక్స్, డీప్-టెక్ వంటి రంగాలను అనుసంధానిస్తూ అభివృద్ధిని వేగవంతం చేస్తామని అన్నారు. పాలనలో పారదర్శకత, సామర్థ్యం పెంచేందుకు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (RTGS), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విశ్లేషణలు, రియల్ టైమ్ మానిటరింగ్ వ్యవస్థలు, 'అవేర్' (AWARE) వంటి ముందస్తు అంచనా సాధనాలను వినియోగిస్తున్నామని, ఇవి మెరుగైన పౌర సేవలకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలనా సంస్కరణలు, పారదర్శక విధానాలు, వ్యాపార అనుకూల వాతావరణం కారణంగా గత రెండేళ్లలోనే ఆంధ్రప్రదేశ్‌కు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి సభకు తెలియజేశారు. దీనివల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక వృద్ధికి మార్గం సుగమమైందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాల మధ్య పెట్టుబడుల ఆకర్షణ కోసం అనారోగ్యకరమైన పోటీ తగదని హితవు పలికారు. కేవలం ప్రోత్సాహకాలపై ఆధారపడకుండా మౌలిక సదుపాయాల బలోపేతం, విధాన స్థిరత్వం, అనుమతుల వేగవంతం వంటి సుస్థిర అభివృద్ధి మార్గాలపై దృష్టి సారించాలని రాష్ట్రాలకు సూచించారు. సమ్మిళిత అభివృద్ధి తమ ప్రభుత్వ అజెండా అని పునరుద్ఘాటించిన చంద్రబాబు, ప్రతి కుటుంబానికి ఇల్లు, పారిశుద్ధ్యం, కుళాయి నీరు, స్వచ్ఛమైన వంట ఇంధనం, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ, ప్రత్యక్ష నగదు బదిలీ వంటి ఏడు ప్రాథమిక అవసరాలను అందిస్తామని తెలిపారు. సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మందికి అండగా నిలిచేందుకు ఉద్దేశించిన వినూత్న 'పీ4-ఎంబీకే 10-20' కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఆరోగ్య రంగంలో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా నివారణ వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని, ఏఐ ఆధారిత విద్యతో భవిష్యత్ అవసరాలకు యువతను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5 కంటే తక్కువగా ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, జనాభా సుస్థిరతపై జాతీయ స్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. భవిష్యత్తులో శ్రామిక శక్తి కొరత, వృద్ధాప్య సంబంధిత సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్ర జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించినట్లు తెలిపారు. సహకార సమాఖ్య స్ఫూర్తికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని, 'వికసిత భారత్ 2047' అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# నిధులు ఇచ్చి తెలంగాణ అభివృద్ధికి సహకరించండి.

### -ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి





**న్యూఢిల్లీ, జూన్ 11 (వార్తాప్రభ) :** న్యూఢిల్లీలో జరిగిన కీలక రాజకీయ, అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రత్యేకంగా కలిశారు.నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం అనంతరం జరిగిన ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. అనంతరం జరిగిన సమావేశంలో తెలంగాణ అభివృద్ధి దిశగా చేపడుతున్న కార్యక్రమాలను సీఎం వివరించారు. నీతి ఆయోగ్ వేదికగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, దేశ అభివృద్ధికి విద్య మరియు వైద్యం రెండు ప్రధాన స్తంభాలని స్పష్టం చేశారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రజల పురోగతే దేశ పురోగతికి పునాది అని, విద్యావంతులైన, ఆరోగ్యవంతులైన పౌరులే ఆర్థికాభివృద్ధికి ప్రధాన శక్తిగా మారతారని అభిప్రాయపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ద్వారా పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని ఆయన తెలిపారు. కోట్లాది మంది ప్రజల వివరాలను సేకరించిన ఈ సర్వేలో సామాజిక వెనుకబాటుతనానికి భూమి, ఆస్తుల కంటే విద్యే ప్రధాన కారణమని తేలిందన్నారు. అందుకే విద్యను అందరికీ చేరువ చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. విద్యాశాఖను తన వద్దే ఉంచుకోవడానికి కారణం కూడా విద్యపై ఉన్న విశ్వాసమేనని సీఎం వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు విస్తృత స్థాయిలో మార్పులు చేపడుతున్నామని చెప్పారు. ఇంగ్లీష్ మీడియం బోధన, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, పాఠశాల బస్సులు, క్రీడా సదుపాయాలు వంటి సౌకర్యాలను కల్పిస్తున్నామని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ పాఠశాలల్లో అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకోవడం ద్వారా సామాజిక సమానత్వం పెరుగుతుందని, కుల వివక్ష తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులు ఈ విద్యా నమూనాను పరిశీలించాలనుకుంటే స్వాగతిస్తామని కూడా తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాభివృద్ధిపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. కృత్రిమ మేధస్సు, ఆధునిక సాంకేతిక రంగాల్లో యువతకు అవకాశాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యంగా ఉన్నాయని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూప్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. 'తెలంగాణ రైజింగ్' విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మరింత బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. ఉన్నత విద్య, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు తెలంగాణను కేంద్రంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అదే సమయంలో రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ, మూసీ నది పునరుజ్జీవనం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, సెమీకండక్టర్ పరిశ్రమలు, హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు వంటి కీలక అంశాల్లో కేంద్ర సహకారం అందించాలని ప్రధానమంత్రిని కోరారు. దేశ ప్రజల విద్య, ఆరోగ్య రంగాలపై మరింత పెట్టుబడులు పెడితే భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ..

### -ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవం



**భూపాల్, జూన్ 11 (వార్తాప్రభ) :** మధ్యప్రదేశ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఎన్నికల వేళ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.కోర్టు కేసుల సాంకేతిక కారణాలను చూపుతూ.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్, సీనియర్ నేత మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఈ పరిణామంతో మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఇద్దరికి బదులుగా ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఈసీ ప్రకటించింది. అందులో తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్, మహేశ్ ఉన్నారు. సంఖ్యాబలం ప్రకారం దక్కాల్సిన సీటును చేజార్చుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు నైరాశ్యంలో ఉన్నాయి.

**రేపు రాష్ట్రపతితో కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీ..** ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. తమకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, రేపు 62 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్నారు. ఇందుకోసం వారు ఇప్పటికే రాష్ట్రపతి భవన్ నుంచి ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వెనుక జరిగిన పరిణామాలను, ప్రజాస్వామ్య ఉల్లంఘనలను వివరిస్తూ రాష్ట్రపతికి వారు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నారు. మరోవైపు ఈ వ్యవహారంపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇప్పటికే న్యాయపోరాటానికి దిగింది. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణను సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను పరిశీలించిన అత్యున్నత ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

## వేలం ప్రకటన

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E. P. No. 5 / 2019
in
O.S.No.103 / 2017
BETWEEN :-
బోయపాటి పాండు రంగారావు @ రంగారావు (Died) మరియు ఇతరులు
-------D. Hr
మరియు
జోగి వెంకటేశ్వరమ్మ
-------J. Dr

పై నెంబరు డిక్రీబాకీని రాబట్టుకునే నిమిత్తం J.Dr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి యెదుట ది. 01.07.2026న ఉదయం గం. 10.30ని.ల నుండి వేలం వేయబడును. కావున పాడు కొనదలచిన వారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

**షెడ్యూలు :** కృష్ణా జిల్లా పెడన సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా బంటుమిల్లి మండలం, ముంజులూరు గ్రామం లోని R.S. No. 315-1A1నందు గల య. 1.14సెంట్లు మరియు R.S. No. 315-3A-1B1 నందుగల య. 0.70సెంట్లు చేపల చెరువు కు గల హద్దులు :
**తూర్పు** : గురుదాసు గణేష్,
**దక్షిణం** : ఆరేపల్లి రమేష్,
**పడమర** : మురుగు కాలవ,
**ఉత్తరం** : శివలీల భూమి.
**D.Hr విలువ** : రూ.12, 00,000/-
**అమీనా విలువ** : రూ . 18,00,000/-
**మార్కెట్ విలువ** : రూ . 42,32,000/-
NOTE:- E.C. దాఖలా అన్యాక్రాంతములు ఏమియున్నూ లేవు.
**(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

**సోడిశెట్టి బాలాజీరావు**
**D.Hr తరపున న్యాయవాది**
**మచిలీపట్నం. ది.11-6-2026**

## ఏపీ రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం

- కూటమి ఖాతాలోకి మరో నలుగురు ఎంపీలు
- టీడీపీ తరపున విజయ్, భాష్యం రామకృష్ణ, సానా సతీశ్ గెలుపు
- జనసేన నుంచి లింగమనేని రమేశ్ జయకేతనం



**అమరావతి,జూన్ 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కోటాలో ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవం అయింది. కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నుంచి ముగ్గురు, జనసేన పార్టీ నుంచి ఒకరిని ఆయా పార్టీల అధిష్ఠానాలు బరిలోకి దించాయి. టీడీపీ అభ్యర్థులుగా చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, సానా సతీశ్ నామినేషన్లు దాఖలు చేయగా, జనసేన తరఫున లింగమనేని రమేశ్ నామినేషన్ వేశారు. ప్రత్యర్థి పార్టీల నుంచి ఎలాంటి నామినేషన్లు రాకపోగా, ఉపసంహరణ గడువు కూడా ఇవాళ్టితో ముగియడంతో ఈ నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు.

## దస్తావేజు పోయినది

తెలంగాణా రాష్ట్రం, ఉప్పల్, బోడుప్పల్, ద్వారకానగర్, ఫేజ్-2, డోరు నెం.8-95/12/7 కాపురస్తుడు కూచిభొట్ల హనుమంతరావు గారి కుమారుడు కూచిభొట్ల రామచంద్రరావు అను నేను నా తల్లిగారైన కూచిభొట్ల అన్నపూర్ణమ్మ గారి పేరిట ది.09-08-1951వ తేదీన విజయవాడ సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో 1వ పుస్తకం, నెం.2735/1951గా రిజిష్టరు కాబడిన దస్తావేజు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ది.25-05-2026న విజయవాడ బందరురోడ్డు నుండి లెనిన్ సెంటర్‌కు బండిపై వెళుతుండగా మార్గమధ్యములో జారిపడిపోయినవి. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ ఇంటి కాగితములు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.8885646156

### లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు..

## డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి: వైఎస్ జగన్



**అమరావతి,జూన్ 11 (వార్తాప్రభ) :** ఏపీ మెగా డీఎస్సీ పరీక్ష, నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో విచారణ జరిపించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ డిమాండ్ చేశారు. నేడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, డీఎస్సీకి సంబంధించి వెలుగులోకి వస్తున్న వాస్తవాలు అత్యంత దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కుంభకోణాలతో లక్షలాది మంది అభ్యర్థుల నమ్మకాన్ని వమ్ము చేసిందని, ప్రతిభావంతులైన నిరుద్యోగుల జీవితాలను తీవ్రంగా దెబ్బతీసిందని జగన్ ఆరోపించారు. ఇంతటి దారుణమైన నియామక ప్రక్రియను ఎక్కడా చూడలేదని అన్నారు. "అబద్ధాలు, మోసం, దగా, వెన్నుపోటు, కుంభకోణాలకు చొక్కా, ప్యాంటు వేస్తే అది చంద్రబాబు అవుతారు" అని ఆయన విమర్శించారు. లక్షలాది మంది యువత ఆశలు, భవిష్యత్తు ముడిపడి ఉన్న డీఎస్సీ వంటి ప్రక్రియలో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు.

# భవిష్యత్ వైద్య విధానాల్లో 'క్వాంటం బయాలజీ' కీలకం

- వైద్య విద్యా ప్రణాళికలో క్వాంటం బయాలజీని చేర్చేలా ఎన్ఎంసీకి ప్రతిపాదనలు
- డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సుల రూపకల్పనపై దృష్టి
- డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పులాల చంద్రశేఖర్
- వర్సిటీ ఆధ్వర్యంలో క్వాంటం బయాలజీపై సెమినార్ విజయవంతం



**విజయవాడ, జూన్ 11 (వార్తాప్రభ) :** వైద్య పరిశోధనలు, చికిత్సా విధానాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా రాబోయే రోజుల్లో 'క్వాంటం బయాలజీ' కీలకపాత్ర పోషించనుందని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పులాల చంద్రశేఖర్ స్పష్టం చేశారు. క్వాంటం బయాలజీ అనేది వైద్యం, రోగ నిర్ధారణ మరియు బయోమెడికల్ పరిశోధనలలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల అభివృద్ధి చెందుతున్న రంగమని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గురువారం"క్వాంటం బయాలజీ: అణువుల నుండి వైద్యం వరకు" అనే అంశంపై వెబెక్స్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఈ వెబ్ నార్ సెమినార్‌ను ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి ప్రద్యుమ్న సూచనల మేరకు నిర్వహించామని, ఇందులో ప్రద్యుమ్న తమ అమూల్యమైన సలహాలు క్వాంటం ప్రాముఖ్యతలను అందించారన్నారు. క్వాంటం బయాలజీకి సంబంధించిన డిప్లొమా మరియు సర్టిఫికేట్ కోర్సులను త్వరలో ప్రవేశపెట్టవలసిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించడానికి గాను, దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో క్వాంటం బయాలజీ విద్య, శిక్షణా మాడ్యూళ్లను పాఠ్యాంశాల్లో చేర్చేలా జాతీయ వైద్య కమిషన్ కు విశ్వవిద్యాలయం తరపున ప్రతిపాదనలు పంపుతామని ఆయన వెల్లడించారు. తమకు మరియు విశ్వవిద్యాలయానికి నిరంతరం మద్దతు ఇస్తూ, మార్గనిర్దేశం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి మరియు ఆరోగ్య, విద్యా శాఖా కార్యదర్శులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.క్వాంటం సాంకేతికతతో ఆరోగ్య వ్యవస్థల బలోపేతం పై ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్. ప్రద్యుమ్న ఈ సెమినార్‌కు ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు. ఈ వెబ్ నార్ లో పి.ఎస్. ప్రద్యుమ్న ప్రారంభోపన్యాసం చేశారు. ఆరోగ్య సంరక్షణ, పరిశోధన మరియు ఆవిష్కరణల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో క్వాంటం సాంకేతికతల ప్రాముఖ్యతను గురించి ఆయన వివరించారు. ప్రజా ఆరోగ్యష వ్యవస్థలలో క్వాంటం సైన్స్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వ పరంగా చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ, ఆధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో క్వాంటం భౌతికశాస్త్రం యొక్క ఆవశ్యకతను మరియు దాని అనువర్తనాలను వివరించారు. అణువుల నుండి వైద్యం వరకు.. ఈ సెమినార్‌కు ఐఐటి ఢిల్లీ ఢ ఎయిమ్స్ ఢిల్లీకి చెందిన ప్రొఫెసర్ ఆరత్ కల్రా 'రిసోర్స్ పర్సన్'గా వ్యవహరించారు. ఆయన "క్వాంటం జీవశాస్త్రం: అణువుల నుండి వైద్యం వరకు" అనే అంశంపై సుదీర్ఘమైన, విపులమైన ఉపన్యాసం ఇచ్చారు. వైద్య, జీవశాస్త్ర రంగాలలో క్వాంటం బయాలజీ తీసుకువస్తున్న ఇటీవలి పురోగతులను ఆయన సోదాహరణంగా వివరించారు. ఈ సెమినార్ ద్వారా జీవ ప్రక్రియలలో క్వాంటం దృగ్విషయాల పాత్రను వైద్య వర్గాలు అర్థం చేసుకోవడానికి ఒక అద్భుతమైన వేదిక లభించింది. అనుబంధ వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక సభ్యులు చురుకుగా పాల్గొని వక్తతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి. సాయి సుధీర్, పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ కె. సుధ, ఏక్యూవీ డైరెక్టర్ శ్రీ శ్రీధర్, మరియు అప్పాహిక్ కార్యదర్శి సుమైలా సహా పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేడే పాఠశాలలు పునః ప్రారంభం.!

**ఇప్పటికే 90% పాఠ్య పుస్తకాలు ఆయా పాఠశాలలకు అందజేత.!**
**ఒకటి నుండి ఆరు తరగతుల వరకు మారిన పాఠ్యపుస్తకాలు.!**
**ఉపాధ్యాయులకు మారిన పాఠ్యపుస్తకాలపై శిక్షణ పూర్తి.!**



**మచిలీపట్నం జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేసవి సెలవుల అనంతరం నేడే (శుక్రవారం) రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నాయి. పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి పాఠశాలలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, పిల్లలను ఆకర్షించే విధంగా వారిని పాఠశాలలకు రప్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇప్పటికే ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఇప్పటికీ వడగాలుల తీవ్రత తగ్గకపోవడం వల్ల పాఠశాలలు ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభిస్తే బాగుంటుందని చాలామంది తల్లిదండ్రులు భావిస్తున్నారు. అంతేగాక పాఠశాలలు తెరిచిన మరునాడు 13వ తేదీ రెండో శనివారం, 14వ తేదీ ఆదివారం సెలవు దినాలు రావడం వల్ల పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ద్వితీయ విఘ్నం కలుగుతుందని చాలామంది తల్లిదండ్రులు ఈనెల 17వ తేదీ నుండి పాఠశాలలకు పంపడానికి సంసిద్ధం అవుతున్నారు. దానికి ముఖ్య కారణం ఆదివారం వెళ్ళిన వెంటనే అమావాస్య రావడం, ఆ వెంటనే మంగళవారం మంచి రోజులు కావని 17వ తేదీ బుధవారం నుండి పిల్లలను పాఠశాలలకు పంపడానికి ఎక్కువ మంది తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు. పాఠశాలలు తెరిచిన ప్రారంభ దినం నాడు ఉపాధ్యాయుల హాజరు 100% ఉంటుంది. కానీ, విద్యార్థిని విద్యార్థుల హాజరు బహు స్వల్పంగా ఉంటుందని చెప్పవచ్చు.

**ఒకటి నుండి ఆరు తరగతుల వరకు మారిన పాఠ్యపుస్తకాలు:** ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి నుండి ఆరవ తరగతి వరకు మారిన నూతన పాఠ్య పుస్తకాలు ఆయా పాఠశాలలకు ఇప్పటికే సరఫరా చేయడం జరిగింది. దాదాపు 90 శాతం పాఠ్యపుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని కృష్ణాజిల్లా డీఈవో యు వి సుబ్బారావు తనను కలిసిన విలేకరులకు తెలిపారు. పాఠ్యపుస్తకాలను నేరుగా మండల స్థాయి నుండి ఆయా పాఠశాలలకు ఎంఈఓ ల ద్వారా సిఆర్పిల ద్వారా నేరుగా ఆయా పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

**నూతన పాఠ్య పుస్తకాలపై ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ:** నియోజకవర్గస్థాయిలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 4 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు ఆరు రోజులు నూతన పాఠ్యపుస్తకాలపై ఒకటి రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అవి దిగ్విజయంగా పూర్తి చేసినట్లు డీఈవో తెలిపారు. త్వరలో మిగిలిన తరగతుల వారికి కూడా శిక్షణా కార్యక్రమాలు ఉంటాయన్నారు ప్రాథమిక స్థాయిలో ఒకటి, రెండు తరగతుల అభ్యసనంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాలలు తెరిచినప్పటి నుండి 36 రోజులు నిర్విరామంగా పిల్లలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేగాక ఆట, పాట,మాట,ద్వారా కృత్యాధార బోధనలో బాలబాలికలకు ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారన్నారు.శ్రవణ,భాషణ,పఠన లేఖన నైపుణ్యాలకు పెద్దపీట వేస్తున్నట్లుగా తెలిపారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు: ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయుల శిక్షణతో నైపుణ్యాలు పెంచుకొని విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల సంసిద్ధతకు సిద్ధం చేస్తున్నారు. ఇంగ్లీష్ మీడియం తో బాటు తెలుగు మీడియంకు కూడా ప్రాధాన్యతను ఇస్తున్నట్లుగా డీఈవో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఒకటవ తరగతి నుండి పిల్లలకు తెలుగుతో బాటు ఆంగ్ల భాషను కూడా నేర్పడం జరుగుతోందని డిఇఓ సుబ్బారావు తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలలో చక్కని విద్యా బోధన అందిస్తున్నట్లు, ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు రావడానికి ఇదొక కారణం అని డీఈఓ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో హిందీ కూడా నేర్పడం జరుగుతుందన్నారు.**విలువలతో కూడిన విద్య:** విద్యార్థినీ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలనే సంకల్పంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చక్కటి ప్రణాళికలు రూపొందించి ఆచరించడం జరుగుతోంది. ఇప్పటికే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నేతృత్వంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించే దిశగా ప్రణాళికలు రూపొందించడం జరిగింది. ప్రాథమిక స్థాయి నుండి ఈ విద్యా సంవత్సరం నుండి బాలబాలికలకు విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుంది. ఇది విద్యావ్యవస్థలో ఒక కీలక మలుపు అని చెప్పవచ్చు.**తల్లికి వందనం సిద్ధం:** కూటమి ప్రభుత్వం తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం కింద ఈ విద్యా సంవత్సరం ఒక్కొక్కరికి 15,000/- రూపాయలు అందించడం జరుగుతుంది. తల్లికి వందనం నిధులు జులై 1న ప్రభుత్వం విడుదల చేస్తుందని ఇప్పటికే తెలియ జేశారు.అలాగే ఒకటి నుండి పదవ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో బాటు రెండు జతల డ్రస్సులు, టై, బెల్ట్, బూట్లు, బ్యాగు, తదితరాలన్నీ ఉచితంగా అందించడం జరుగుతుంది.

**ఇప్పటికీ తగ్గని కాన్వెంట్ల మోజు:**ఇప్పటికే కొంతమంది తల్లిదండ్రులు దూరపు కొండలు నునుపు అన్న సామెత మాదిరి ప్రభుత్వ పాఠశాలలను విస్మరించి, ప్రైవేటు పాఠశాలల వైపు, కాన్వెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అలాంటి తల్లిదండ్రుల పిల్లలకు తల్లికి వందనం వర్తించకుండా చేయడం ఒక్కటే మార్గమని నిష్ణాతుల అభిప్రాయం.మొత్తం మీద చూస్తే ఇటీవల వేసవి సెలవుల్లో కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని ప్రచారం చేశారు. బడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చి బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు తల్లిదండ్రులకు విడమర్చి చెప్పి పాఠశాలల అడ్మిషన్లు పెరగడానికి దోహదపడ్డారు. ఉపాధ్యాయులతోబాటు జిల్లా విద్యాశాఖ అధికారి, ఉప విద్యాశాఖ అధికారి, ఆయా మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్పిలు, జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాలను సందర్శించి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టారు.దీనివల్ల ఆశించిన ప్రగతి లభించిందనే చెప్పవచ్చు. ఇలా ప్రతి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చే లాగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అధికారులు కృషి చేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి. అంతేగాక కొంతమంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వారి పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడం జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ వారి పిల్లల్ని తప్పక ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలనే నిబంధన కూటమి ప్రభుత్వం పెడితే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి. అప్పుడు ఇది నిజంగా శుభసూచకమే.!

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు నూతన ఆర్ఎంఓగా డా. జి. భానుమూర్తి.

**అసిస్టెంట్ ఆర్ఎంఓలుగా డా"నాగలక్ష్మి, రాజన్.**




**మచిలీపట్నం జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ సర్వజన వైద్యశాల పరిపాలనను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా ఆసుపత్రిలో కీలక నియామకాలు చేపట్టారు. ఇటీవల ఆసుపత్రిలో చోటుచేసుకున్న పలు సంఘటనలు, వైద్య సేవల నిర్వహణపై వచ్చిన సూచనల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి ప్రత్యేక దృష్టి సారించి ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు ప్రారంభించారు.ఈ క్రమంలో ఆసుపత్రి పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ ( హెచ్ డి ఎస్) కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు నూతన రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ ( ఆర్ ఎం ఓ) గా ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. జి. భానుమూర్తిని నియమించారు. డా. భానుమూర్తి ప్రస్తుతం జిల్లా అంధత్వ నివారణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. కృష్ణా జిల్లా కంటి శస్త్రచికిత్సల నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాల్లో నిలిచిన జిల్లాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రజలకు అందుబాటులో కంటి వైద్య సేవలను విస్తరించడం, అంధత్వ నివారణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన విశేష కృషి చేశారు.వైద్య పరిపాలన, సేవా కార్యక్రమాల అమలు, ప్రజారోగ్య రంగంలో ఆయన చూపిన ప్రతిభకు గాను పలువురు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు, సేవా పురస్కారాలు అందుకున్నారు. ఇదే సందర్భంగా ఆసుపత్రి పరిపాలనలో సమన్వయం పెంచేందుకు అసిస్టెంట్ ఆర్ఎంఓలుగా ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రాజన్ తో పాటు డా. నాగలక్ష్మిలను నియమించారు. వీరి నియామకంతో ఆసుపత్రిలో వైద్య సేవల పర్యవేక్షణ, రోగుల సమస్యల పరిష్కారం, సిబ్బంది సమన్వయం మరింత మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన అధికారులు ఆసుపత్రిలో సేవల నాణ్యతను పెంపొందించడం, రోగులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, పరిపాలనలో పారదర్శకత తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత గుమ్మడి గోపాలకృష్ణకు జిల్లా యంత్రాంగం ఘన సన్మానం



**మచిలీపట్నం జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్, ప్రముఖ తెలుగు రంగస్థల కళాకారుడు, పద్యనాటక గాన గంధర్వుడు కళారత్న గుమ్మడి గోపాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక సంగీత నాటక అకాడమీ అవార్డు ప్రకటించడం పట్ల జిల్లా కలెక్టర్ డీకే బాలాజి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం మేడూరు గ్రామానికి చెందిన గుమ్మడి గోపాలకృష్ణ 1955లో జన్మించారు. ప్రముఖ నాటకకర్త ఆచంట వెంకటరత్నం ప్రోత్సాహంతో 1982లో నాటక రంగంలో ప్రవేశించి, తన అపూర్వ ప్రతిభతో తెలుగు రంగస్థల కళారంగంలో విశిష్ట స్థానం సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ డిజిటల్ సాంకేతికతను వినియోగించి నాటక రంగాన్ని యువతరానికి చేరువ చేసేందుకు కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి (ఎఫ్ఏసీ) ఎస్. పోతురాజు, పమిడిముక్కల తహశీల్దారు గుమ్మడి గోపాలకృష్ణను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.తెలుగు నాటక రంగానికి గుమ్మడి గోపాలకృష్ణ అందించిన సేవలకు గుర్తింపుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణమని ఈ సందర్భంగా జిల్లా అధికారులు పేర్కొన్నారు.

## ప్రయాణికులు భద్రత కోసం ఆటో డ్రైవర్లు తో ట్రాఫిక్ పోలీసులు ప్రమాణం




**విజయవాడ పశ్చిమ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలో ని వన్ ట్రాఫిక్ పోలీసులు గురువారం ఆటో డ్రైవర్లు తో తమ తమ విధులు పట్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారితో ప్రమాణం చేయించారు.ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు ఉత్తర్వుల ప్రకారం, ట్రాఫిక్ డిసిపి శ్రీమతి షేక్ షరీన్ బేగం ఆదేశాల మేరకు, వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు సూచన ప్రకారం వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సిఐ ఉమామహేశ్వరరావు గురువారం గద్ద బొమ్మ బొమ్మ సెంటర్ లో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత, ప్రయాణికుల భద్రతపై ద దిశ నిర్దేశం చేస్తూ ప్రమాణం చేయించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఆటోలకు సరైన అన్ని పత్రాలు మెయింటైన్ చేయాలని, ముఖ్యంగా మహిళలు వృద్ధులు పట్ల జాగ్రత్త వహించాలని, అందరూ నిర్దేశించిన రహదారిలోనే ప్రయాణం చేయాలని, వన్ వేలో ప్రాణం చేయరాదని, ప్రయాణికులు ఎవరైనా విలువైన వస్తువులు వదిలిపెట్టిన యెడల దగ్గర్లోని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలియపరచాలని ప్రమాణం చేయించారు. అలాగే తారాపేట రోడ్డులో వన్ వే వస్తున్న వాహనాలను ఆపి, జరిమానా విధించి కౌన్సిలింగ్ నిర్వహించారు. తొందరగా ఇంటికి వెళ్లొచ్చు కదా అని ఎవరు కూడా వన్ వే లో రాకూడదని, పొరపాటుగా యాక్సిడెంట్ జరిగితే మన కుటుంబానికి తీరని లోటు కలుగుతుందని మరియు పీఎం రహత్ కింద ఎటువంటి సహాయం రాదని, వన్ వే లో వచ్చి యాక్షడెంట్ జరిగితే ఇన్సూరెన్స్ కవరేజీలు రావని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఓంకార్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టదారుల పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి



**నూజివీడు, జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి);**నూజివీడు మండలం దేవరగుంట గ్రామంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార ఙ పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై రైతుల్లో నెలకొన్న భయాందోళనలను కూటమి ప్రభుత్వం పూర్తిగా తొలగించిందన్నారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ద్వారా రైతుల భూములకు సంపూర్ణ భద్రత, యాజమాన్య హక్కులకు మరింత రక్షణ కల్పిస్తున్నామని పేర్కొన్నారు.రైతు సంక్షేమం, భూ హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత కాప్రా శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఎండోమెంట్స్‌కు బదిలీ చేయడం చారిత్రక నిర్ణయం

**హర్షం వ్యక్తం చేసిన పురోహిత సమాఖ్య**



**విజయవాడ:-జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ఈడబ్ల్యూఎస్ శాఖ నుండి దేవాదాయ శాఖకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విజయవాడ సత్యనారాయణపురంలోని సమాఖ్య సభ్యుల నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమాఖ్య ప్రతినిధి బృందం పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మశ్రీ బుచ్చి రామ్‌ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సమాఖ్య వ్యవస్థాపకుడు యామిజాల నరసింహమూర్తి మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయంతో బ్రాహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయ శాఖ నుండి బిసి వెల్ఫేర్ శాఖకు మార్చడం వల్ల బ్రాహ్మణ సమాజ మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. అప్పటి నుండి తాము చేస్తున్న నిరంతర పోరాటానికి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మశ్రీ బుచ్చి రామ్‌ప్రసాద్ పట్టుదల ఫలితంగా కూటమి ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకుని ఈ జీవో విడుదల చేయడం అభినందనీయం అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను తిరిగి దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావడం ద్వారా 'పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా ప్రభుత్వం గుర్తించడం' అనే కూటమి మ్యానిఫెస్టోలోని ప్రధాన హామీ అమలుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. ఇది రాష్ట్రంలోని 1.20 లక్షల మంది పురోహితులకు, వారి కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని గతంలో తాను బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా పనిచేసినప్పటి జ్ఞాపకాలను యామిజాల నరసింహమూర్తి గుర్తుచేస్తూ, దేవాదాయ ధర్మాదాయ శాఖా పరిధిలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఉంటే, మేనేజింగ్ డైరెక్టర్‌గా దేవాదాయ శాఖ అధికారులు ఉంటారని, వారు పురోహితులకు, వేద పండితులకు, వేద పాఠశాలలకు పెద్దపీట వేసేవారని, 'వేద వ్యాస స్కీం' వంటి పథకాలు అద్భుత ఫలితాలిచ్చాయని పేర్కొన్నారు. వివిధ కులవృత్తుల వారికి 45 మరియు 50 సంవత్సరాలకు ప్రభుత్వం పింఛను మంజూరు చేసినట్లుగానే పురోహితులకు కూడా 45 ఏళ్లకే పింఛను ఇచ్చే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విలేకరుల సమావేశంలో సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షులు పొదిల నారాయణమూర్తి, తెన్నేటి సునీల్ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీధర్ శర్మ, బంకుపల్లి అంజనీ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో భారీ వర్షం.. ఎండ తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం..



**మచిలీపట్నం జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో గురువారం రాత్రి ఈదురు గాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకస్మికంగా కురిసిన వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురు గాలులు వేయడంతో విద్యుత్ శాఖ అధికారులు అప్రవర్తమై రాత్రి రెండు గంటల వరకు విద్యుత్తును నిలిపివేశారు. వర్షం తగ్గిన అనంతరం విద్యుత్ ను పునరుద్ధరించారు. ప్రధాన రహదారులు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రాత్రి కురిసిన వర్షానికి వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత రెండు రోజులుగా భానుడి ప్రతాపంతో ఉక్కపోత, ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఊరట కలిగించింది. సాయంత్రం నుంచి మేఘావృతమైన వాతావరణం నెలకొనగా, అనంతరం ఈదురు గాలులతో పాటు భారీ వర్షం కురిసింది. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడింది. బస్టాండ్ లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో మునిగాయి. మరోవైపు, వర్షం కారణంగా ఎండ వేడితో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఉపశమనం పొందడంతో ఆనందం వ్యక్తం చేశారు. వర్షం కొనసాగితే వ్యవసాయ పనులకు కూడా ఉపయోగపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేట ఎస్ఐ ను సన్మానించిన టిడిపి నాయకులు




**అనుమసముద్రంపేట జూన్ 11 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండల నూతన ఎస్ఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన షేక్ జిలాని భాషను స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని పలు అంశాలపై వారు ఎస్ఐ తో చర్చించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం పోలీసులకు ఎల్లప్పుడూ ఉంటుందని వారన్నారు.నూతన ఎస్ఐ ప్రజలతో మమేకమై ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా విధులు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు ఎస్ఐ ను కలిసిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు మండల మైనార్టీ నాయకులు షేక్ జిలాని భాష మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ భాషా మండల ఉపాధ్యక్షులు దేవరాల హజరత్తయ్య నాయకులు డాక్టర్ ఖాజామీయా నజీర్ అహ్మద్ యస్దాని భాష కృష్ణారెడ్డి షేక్ అఫ్జల్ షేక్ రహమత్ నవాజ్ గోవిందయ్య ఇతర నాయకులు ఉన్నారు.

## డివైడర్ ను ఢీకొట్టిన బైక్.. ఒకరికి గాయాలు

**బుక్కరాయసముద్రం జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి సెంట్రల్ జైలు వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. శింగనమల మండలం నుంచి అనంతపురం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఫరూక్ అనే వ్యక్తి నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు వెంటనే స్పందించి అనంతపురం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## మునిసిపల్ అధికారుల లీలలు

**జనం లేని చోట డ్రైనేజీలు!**



**జగ్గయ్యపేట జూన్ 11 (వార్తప్రభ)** పట్టణంలోని ఒకటో వార్డులో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు చూస్తుంటే స్థానిక ప్రజలకు ముక్కున వేలేసుకోవడం మినహా మరేం చేయాలో తోచడం లేదు. జనం నివసించే ప్రాంతాల్లో మురికికూపాలు దర్శనమిస్తుంటే.. అసలు జన సంచారమే లేని ప్రదేశాలలో కొత్త డ్రైనేజీలు వెలుస్తుండటం ఇక్కడి విచిత్ర పరిస్థితికి అద్దం పడుతోంది. సాధారణంగా ఎక్కడైనా ప్రజలు నివసించే ప్రాంతాల్లో మురుగునీటి సమస్యను పరిష్కరించడానికి డ్రైనేజీలు నిర్మిస్తారు. కానీ ఒకటో వార్డులో ( కోర్టు ఎదురుగా) కథ అడ్డం తిరిగింది. ఇళ్లు, జనాభా దట్టంగా ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు ఎన్నో ఏళ్లుగా మొత్తుకుంటున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. కానీ నిర్మానుష్యంగా ఉన్న చోట్ల మాత్రం కొత్త కాలువలు వెలుస్తున్నాయి. అసలు అక్కడ ఎవరికోసం డ్రైనేజీలు కడుతున్నారు? ఏ కాంట్రాక్టరుకు బిల్లులు ఇప్పించి, ఎవరికి లబ్ధి చేకూర్చడం కోసం ఈ ప్రజాధనాన్ని తగలేస్తున్నారు?" అని స్థానిక ప్రజలు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు.

**ముందు కాలువలు.. ఆ తర్వాత రోడ్లు** ఎక్కడైనా సరే ముందుగా సీసీ రోడ్డు వేసి, దాని లెవెల్స్ (మట్టాలు) చూసుకుని, ఆ తర్వాత నీరు సజావుగా సాగిపోయేలా సైడ్ కాలువలు నిర్మిస్తారు. కానీ జగ్గయ్యపేట మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇక్కడ ముందుగానే సైడ్ కాలువలు కట్టేశారు! రేపు రోడ్డు వేసేటప్పుడు ఈ కాలువల లెవెల్స్ సరిపోకపోతే పరిస్థితి ఏంటి? మళ్లీ వాటిని కూల్చేసి కొత్తవి కడతారా? అంటే కాంట్రాక్టర్లకు డబుల్ ముట్టజెప్పడానికే ఈ తరహా వింత ప్రణాళికలు వేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఒకటో వార్డే కాదు.. జగ్గయ్యపేట పట్టణంలోని అనేక కీలక ప్రాంతాల్లో నేటికీ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. దోమల వ్యాప్తితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి అత్యవసర ప్రాంతాలను వదిలేసి నిధులన్నీ ఇలా జనం లేని చోట ఖర్చు పెట్టడం వెనుక ఉన్న అంతర్యమేమిటో అధికారులకే తెలియాలి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం స్పందించి జగ్గయ్యపేట ఒకటో వార్డులో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరపాలని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బస్సు - లారీ ఢీ.. ఆరుగురికి తీవ్రగాయాలు

పెనుకొండ **జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెనుకొండ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. అమ్మవారిపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై బస్సు - లారీ ఢీకొన్నాయి. దీంతో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# గుడివాడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## –అభివృద్ధి పనులు అమృత్ 2.0 పనులపై సమగ్ర సమీక్ష..



**గుడివాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధ్యక్షతన మెగా ఇంజినీరింగ్ ప్రతినిధులు, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత్ 2.0 పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, అధికారులు వివిధ అభివృద్ధి పనుల పురోగతి వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. త్రాగునీటి సరఫరా ప్రాజెక్టులో భాగంగా 3 ఎలివేటెడ్ లెవెల్ స్టోరేజ్ రిజర్వాయర్ల పనులను వారం రోజుల్లో ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఖ+ఔ నెట్‌వర్క్‌కు సంబంధించి రాజేంద్రనగర్ ఏరియాలో నెల రోజుల్లో పనులు మొదలుపెడతామని, బేతవోలు చెరువు అభివృద్ధి పనులు 15 రోజుల్లో ప్రారంభిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఒక్కొక్క పనిని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. పట్టణంలో అనేక ప్రాంతాల్లో ఉన్న పాత త్రాగునీటి పైప్‌లైన్‌ల స్థానంలో నూతన పైప్‌లైన్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అవుతున్న మెగా ఇంజినీరింగ్ సంస్థ నిర్వాహకులకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. పి4లో భాగంగా గుడివాడ అభివృద్ధిలో మరింత మంది పారిశ్రామికవేత్తలు, సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎం.ఈ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ ప్రవీణ్, డి.ఈ పాండురంగ, మున్సిపల్ డీఈ శరత్ చంద్ర, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, బూరగడ్డ శ్రీకాంత్, పంద్రాజు సాంబయ్య, చెకూరు జగన్మోహన్ రావు, మెగా ఇంజినీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడకు శాశ్వత భవన నిర్మాణం దిశగా కీలక అడుగు

**గుడివాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ శాశ్వత భవన నిర్మాణం కోసం 300 గజాల విలువైన స్థలాన్ని విరాళంగా అందించిన ప్రముఖ రొటేరియన్ ఎ. సుబ్రహ్మణ్యేశ్వరరావు ని గురువారం సాయంత్రం రాజేంద్రనగర్‌లోని జి.వి. పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాలులో జరిగిన క్లబ్ వీక్లీ సమావేశంలో ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, క్లబ్ కౌన్సిలర్స్ మరియు సభ్యులు కలిసి సుబ్రహ్మణ్యేశ్వరరావు కి శాలువా, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ భవన నిర్మాణ నిధుల సేకరణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. పలువురు సభ్యులు ఉదారంగా స్పందించి సుమారు రూ.10 లక్షల విరాళాలను ప్రకటించారు. భవన నిర్మాణానికి అవసరమైన మిగిలిన నిధులను కూడా త్వరలో సమీకరించేందుకు సభ్యులు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సభలో పాల్గొన్న సభ్యులందరూ అత్యంత సానుకూలంగా స్పందించి, క్లబ్‌కు శాశ్వత భవనం నిర్మించాలనే సంకల్పానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. దాత ఎ. సుబ్రహ్మణ్యేశ్వరరావు సేవాభావాన్ని కొనియాడుతూ పలువురు సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ



1958లో స్థాపించబడినప్పటి నుంచి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తోందని, శాశ్వత రోటరీ భవనం నిర్మాణంతో క్లబ్ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, మాజీ అధ్యక్షులు, సీనియర్ రోటేరియన్స్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు...

## - పల్లెలు పరిశుభ్రంగా ఉండాలి...



**గుడ్లవల్లేరు,జూన్ 11 (వార్తాప్రభ) :** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని అన్న మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేస్తూ... మన పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ విషయమై మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అందరు గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో అమలు చేస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, స్వచ్ఛ రథం నిర్వహణ, చెత్త సేకరణ, తడి-పొడి చెత్త వేరు చేయడం, గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం తదితర అంశాలపై విస్తృతంగా ఎంపీడీవో ఇమ్రాన్ చర్చించారు. స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి రోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అదే విధంగా డిప్యూటీ ఎంపీడీవోలు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు స్వచ్ఛ రథం నిర్వహణను నిరంతరం పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని ఎంపీడీవో ఇమ్రాన్ సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచవచ్చని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ గ్రామాల లక్ష్యాన్ని సాధించాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవోలు జి.ఎస్.ఎస్. అంజనాదేవి.ఎలీషారావు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ స్వరూప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ పోలుకొండ బలరాం, సాయి శ్రీను, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏజేల్ నరసింహారావు, బలగం వెంకటరమణ డి.ఫణిదీప్, పామర్తి దుర్గా నాగమల్లేశ్వరరావు, జగదీష్, సుధారాణి, జగదీష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో స్వచ్ఛ రథం..



**పెనుగంచిప్రోలు, జూన్ 11 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల పరిషత్ ద్వారా తిరిగే స్వచ్ఛరథం గురువారం నవాబుపేట గ్రామంలో తిరిగింది.గ్రామ ప్రజలనుండి పాత ప్లాస్టిక్ వస్తువులు ,పుస్తకాలు, అట్టలు, పాత ఇనుము సేకరించి వాటివిలువకు సరిపడే సరుకులు (పంచదార ,కందిపప్పు, నూనె ప్యాకెట్ లు, సబ్బులు), మొదలైన ఇంటి అవసరాలకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులు ఇచ్చినట్లు స్వచ్ఛరథం ఆపరేటర్ తమ్మిశెట్టి ముక్కంటి తెలియచేశారు. దీనివలన గ్రామంలో పొడి చెత్త సమస్య తీరి గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని మండలపరిషత్ అభివృద్ధి అధికారి శ్రీను తెలియ జేసారు.

# గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి..

- అధికారుల సమీక్ష సమావేశంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్....



**కృత్తివెన్ను,జూన్ 11 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృతివెన్ను మండలం లో వేసవి దృష్ట్యా త్రాగు నీటి సమస్య రాకుండా చుడాలని ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ రాజ్ అధికారులతో గురువారం కృతివెన్ను మండల పరిషత్ కార్యాలయంలో శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు.గ్రామాల వారీగా ప్రజల నీటి ఇబ్బంధులను అడిగి తెలుసుకొని, అధికారులుకు సూచనలు చేశారు. ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసి ప్రజలకు నీటి ఇబ్బంది రాకుండా చేయాలని ఆదేశాలు ఇచ్చారు.కాలవ పూడిక తీత పనులను పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు పాల్గొన్నారు

# బాబు ష్యూరిటీ.. వెన్నుపోటు గ్యారంటీ

## – రేపు వైయస్ఆర్ సిపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ



**గుడివాడ,జూన్ 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ “వెన్నుపోటుకు రెండేళ్లు” పేరుతో నిరసన కార్యక్రమాలను చేపట్టింది. ఈ క్రమంలో భాగంగా శుక్రవారం (జూన్ 12) గుడివాడలో భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయంలో నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయలేదని సూపర్ సిక్స్ పేరుతో మహిళలను, నిరుద్యోగులను, రైతులను ప్రభుత్వం దగా చేసింది. కూటమి పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలందరికీ కూటమి ప్రభుత్వ మోసాలను వివరించేందుకు చేపట్టిన ఈ ర్యాలీ, ఉదయం 9 గంటలకు ఏలూరు రోడ్ లో ఉన్న పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను స్థలం నుండి నిరసన ర్యాలీ బయలుదేరి నెహ్రూ చౌక్ మీదగా మార్కెట్ సెంటర్లోని గాంధీ మండపం వరకు నిర్వహించబడును. ఈ నిరసన ర్యాలీలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాలవారు అందరూ క్రమశిక్షణతో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాలేటి చంటి, ఎం.వి నారాయణరెడ్డి, పెయ్యల ఆదాము, మట్ట జాన్ విక్టర్, కందుల నాగరాజు, అద్దేపల్లి పురుషోత్తం, షేక్ సయ్యద్, ఎస్ కే బాజీ, కరిముల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికలో జల్లు కుళాయిలు ఏర్పాటు

## –సాధనాల వెంకన్న బాబు చొరవ అభినందనీయం

**అమలాపురం,జూన్ 11 (వార్తాప్రభ) :** అమలాపురం మున్సిపల్ కాలనీలోని శ్మశాన వాటిక (బరియల్ గ్రౌండ్) వద్ద అంత్యక్రియల కోసం వెళ్లే ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక సామాజిక సేవకుడు సాధనాల వెంకన్న బాబు ముందుకొచ్చారు. అంత్యక్రియల అనంతరం స్నానాలు చేయడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఆయన తన సొంత ఖర్చులతో జల్లు కుళాయిల (షవర్) సదుపాయాన్ని ఏర్పాటు చేయించారు. ఆత్మీయులను కోల్పోయిన బాధలో ఉండే కుటుంబ సభ్యులు,బంధువులు అక్కడ సరైన స్నాన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించిన వెంకన్న బాబు వెంటనే స్పందించి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన సేవా దృక్పథాన్ని అభినందిస్తున్నారు. సాధనాల వెంకన్న బాబు సామాజిక సేవలో ఎప్పుడూ ముందుంటారని స్థానికులు పేర్కొంటున్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచి విశేష సేవలు అందించిన ఆయన, నిస్సహాయులు, పేదలు, వృద్ధులకు అవసరమైన సహాయం చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఎలాంటి రాజకీయ పదవులు,



వ్యక్తిగత ఆశలు లేకుండా కేవలం సేవా భావంతో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న వెంకన్న బాబు వంటి వ్యక్తులు యువతకు ఆదర్శమని స్థానికులు కొనియాడుతున్నారు. శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన ఈ సదుపాయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.

# బీహార్ కా వస్తాద్.. లాలూ ప్రసాద్ యాదవ్..!

## –బాపట్లలో ఘనంగా78వ జన్మదినోత్సవ వేడుకలు





**బాపట్ల,జూన్ 11 (వార్తాప్రభ) :** బీహార్ మాజీ ముఖ్యమంత్రి కేంద్ర రైల్వే శాఖ మాజీ మంత్రి రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ జాతీయ అధ్యక్షులు జననేత లాలూ ప్రసాద్ యాదవ్ 78వ జన్మదినోత్సవ వేడుకలు బాపట్లలో సమాజవాది పార్టీ జిల్లా శాఖ తరపున ఘనంగా జరుపబడినాయి. ఈ సందర్భంగా బాపట్ల పట్టణంలోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రముఖ కళ్ళ వైద్య నిపుణులు డా పి శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా కేకు కోసి తదనంతరం ఆసుపత్రిలోని ఇన్ పేషెంట్లకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్ ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు అని తెలియజేశారు అంతేగాకుండా లాలు వివిధ హోదాల్లో ఉన్నప్పుడు ఆయన సాధించిన విజయాలను వివరించారు కేంద్ర రైల్వే శాఖ నిర్వహించినప్పుడు నష్టాలలో ఉన్న రైల్వేను లాభాల పట్టాలపైకి తీసుకురావడం చాలా గొప్ప విజయం గా ఐఐఎం అధ్యాపక బృందం కొనియాడినది అంతేకాకుండా విద్యార్థులకు లాలూ ప్రసాద్ యాదవ్ తో మేనేజ్మెంట్ టెక్నిక్స్ గురించి ఉపన్యాసాలు ఇప్పించుట విశేషం రైల్వే మంత్రిగా లాలు పేదవారు ఏసీలలో ప్రయాణించాలని తక్కువ ఖర్చుతో ఉండే ఏసీ రైలు ఏర్పాటు చేయించాడు రైల్వేలలో పనిచేస్తున్న కొన్ని వేల మంది కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయించాడు . ప్రముఖ విశ్లేషకులు చెప్పినట్టు బిజెపితో ఏ దశలోనూ రాజీ పడని ప్రాంతీయ పార్టీ ఆర్జెడి లాలు కోర్టు కేసులు జైలు శిక్షలు భరించడానికి సిద్ధపడ్డాడు కానీ బిజెపితో రాజీ మాత్రం ఒప్పుకోకపోవడం ఆయన గొప్పతనం ఈ కార్యక్రమములో కాంద్రు శరత్ కుమార్ దర్శి భాస్కరరావు అడ్వకేట్ అడే అనుష సమాజవాది పార్టీ కార్యకర్తలు లాలూ ప్రసాద్ యాదవ్ అభిమానులు పాల్గొన్నారు.

# నరసాపురం జిల్లా కలెక్టర్ లక్ష్మీశా రాక



**విస్సన్నపేట,జూన్ 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గురుకుల పాఠశాల నందు శుక్రవారం నిర్వహించే స్పెషల్ పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ లక్ష్మీశా రానున్నట్లు తిరువూరు ఆర్డీవో కుమార్ మీడియా సమావేశంలో తెలియజేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు హాజరవుతారని సమస్యలు తక్షణం పరిష్కరించుకునేందుకు ఈ వేదికను అందరూ ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తక్షణమే బీసీ రక్షణ చట్టం తీసుకురావాలి.

- బీసీలపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి
- అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి.ఎల్.పి. యాదవ్ డిమాండ్





**మార్కాపురం,జూన్ 11 (వార్తాప్రభ) :** నాగులుప్పలపాడు మండలం, ఇరుముడి గ్రామంలో గొర్రెల కాపరులపై జరిగినటువంటి దాడిలో గాయాల పాలైనటువంటి బాధితులని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ పరామర్శించారు. చినగంజం మండలానికి చెందినటువంటి కొందరు గొర్రెల కాపరులు వాటిని మేపుకుంటూ నాగులుప్పలపాడు మండలంలోని ఈదు ముడి గ్రామ పొలాలలో ఎలాంటి పంటలు లేని పరిస్థితులలో ఇటీవల కురిసిన వర్షానికి వచ్చినటువంటి గడ్డిని చూసి ఆ పొలాల్లో తమ జీవాలను తోలడం జరిగింది. అది గమనించినటువంటి ఆ పొలాల యజమానులైనటువంటి ఓసీలు తమ పొలాల్లో గొర్రెలను తోలడాన్ని ప్రశ్నిస్తూ గొర్రెల కాపరులు అయినటువంటి యాదవులు సమాధానం చెప్పే లోపు తీవ్రంగా కొట్టడంతో వారిలో ఒకరికి ఎడమ భుజంపై బలమైన ఆయుధంతో లేదా వస్తువుతో కొట్టిన కారణంగా ఎడమ భుజానికి తీవ్రమైనటువంటి గాయం జరిగిందని బాధితుడు తెలియచేసినట్లు. పి ఎల్ పి ఒక ప్రకటనలో తెలిపారు. వీరితో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఏకలవ్య ఫౌండేషన్ లీగల్ అవేర్నెస్ వాచ్ డైరెక్టర్ నటుకుల శ్రీనివాసరావు మరియు సామాజిక సేవకుడు బొంతల రాంప్రకాష్ లు బాధితులను పరామర్శించి ఒంగోలు తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ తో ఫోన్లో మాట్లాడి దాడి చేసిన వారిపై తీవ్రమైనటువంటి, చట్టపరమైనటువంటి సెక్షన్ల ద్వారా కేసులు నమోదు చేసి బాధితులకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిఐ తప్పకుండా తగువిధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావాల్సిన పరిస్థితులు ఉన్నాయని తామందరం ఆ చట్టాన్ని వెంటనే అమలులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. ఈ దాడి విషయం విషయం తెలిసి అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్ బీసీలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాట్లు తెలిపారు. ఈ మేరకు ఈరోజు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లో వైద్య సౌకర్యాన్ని పొందుతున్నటువంటి బాధితులను పరామర్శించడం అయినదని అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ తెలియజేశారు.

# పేదరిక నిర్మూలనకు మెయిల్ క్రిష్ణారెడ్డి కృషి...








**గుడ్లవల్లేరు,జూన్ 11 (వార్తాప్రభ) :** సమాజంలో పేదరిక నిర్మూలనకు మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధా రెడ్డి దంపతులు కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధులు బి.చింతయ్య, పి.రఘురాం కొనియాడారు. పీ4లో భాగంగా మెయిల్ క్రిష్ణారెడ్డి ఆర్థిక సహాయంతో గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన సేలం వెంకటేశ్వరమ్మకు ఏపీ ఎమ్మెస్ ఆధ్వర్యంలో అల్యూమినియం సామాన్ల వ్యాపారంకు గాను రూ.77వేలను అందించి జీవనోపాధిని కల్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు సచివాల యం వెల్ఫేర్ అసిస్టెంట్ ఎండూరి జ్యోతి, జయరాం, సాయి, రంగారావు, బంగారు మిత్ర కాగిత వరలక్ష్మి పాల్గొన్నారు. పీ4 ప్రాజెక్టులో భాగంగా మెయిల్ కంపెనీ సహకారంతో సింగలూరు గ్రామంలో తుమ్మలచెర్ల శ్రీహరి రూ.72వేల విలువ గల ఐస్ క్రీమ్ బండితో పాటు ఫ్రిజ్ అందయడం జరిగింది. గ్రామ కార్యదర్శి సుధారాణి, టీఓటీ రోహిణి, స్వరూప, అడుసుమిల్లి రాము, బంగారు మిత్ర రాజలక్ష్మి పాల్గొనడం జరిగింది. శేరీ దగ్గుమిల్లి గ్రామంలో లబ్ధిదారుడు కొండవీటి బాలయ్యకు రూ.70వేల విలువైన పాడి గేదెల యూనిట్ జీవనోపాధిగా అందజేయబడింది. ఈ కార్యక్రమంలో టీఓటీ కరుణ, మాజీ సర్పంచ్ జన్ను లక్ష్మిరాణి, బంగారు మిత్ర భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయా బంగారు కుటుంబాల్లో ఆనంద క్షణాలుగా వెల్లువెత్తాయి. ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడేందుకు మెయిల్ క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవలను లబ్ధిదారులతో పాటు స్థానికులు కొనియాడారు.





కామ్రేడ్ అనితక్క పార్థివ దేహంపై ఎర్రగుడ్డను కప్పి నివాళులు అర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు.

# జగద్గిరి నగర్‌లో జనాల గోడు అస్తవ్యస్తంగా మారిన భూగర్భ మురుగునీటి వ్యవస్థ!

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, ధర్నాలు చేసినా ఫలితం శూన్యం: బిఆర్ఎస్ నాయకుడు కొలుకుల జైహింద్**



**జగద్గిరిగుట్ట జూన్ 11, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట విభాగం (డివిజన్) పరిధిలోని జగద్గిరి నగర్‌లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (డ్రైనేజీ) పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. స్థానిక నగరపాలక సంస్థ (కార్పొరేషన్) గడువు ముగిసి రద్దయిన నాటి నుండి ఇక్కడి అధికారులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారంటూ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కొలుకుల జైహింద్ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు బుధవారం ఆయన జగద్గిరి నగర్ బస్తీలో విస్తృతంగా పర్యటించి, వీధుల్లో పొంగిపొర్లుతున్న మురుగునీటి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొలుకుల జైహింద్ మాట్లాడుతూ.. బస్తీలో డ్రైనేజీ సమస్య తీవ్రమవ్వడం వల్ల అది పక్కనే ఉన్న తాగునీటి పైపులైన్లతో కలిసిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల గత కొన్ని రోజులుగా ప్రజల ఇళ్లలోని కుళాయిలలో (నల్లాలు) తాగునీటికి బదులు దుర్వాసనతో కూడిన మురుగునీరు రావడం నిత్యకృత్యంగా మారిందని మండిపడ్డారు. ఈ కలుషిత నీటిని తాగి బస్తీలోని చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్, జలమండలి అధికారులు సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. జగద్గిరి నగర్‌లో నెలకొన్న ఈ భయానక పరిస్థితిపై అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చామని, చిన్నపాటి నిరసనలు (ధర్నాలు) చేసినప్పటికీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న వేసవి కాలంలోనే సమస్య ఇంత జటిలంగా ఉంటే, రానున్న వర్షాకాలంలో బస్తీ పరిస్థితి ఎంత దారుణంగా మారుతుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ మరియు జలమండలి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన కొత్త పైపులైన్లు వేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ ప్రజలందరినీ సమీకరించి మున్సిపల్ కార్యాలయం, జలమండలి కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్‌తో పాటు స్థానిక నాయకులు, బస్తీ పెద్దలు సంతోష్, విజయ్, శ్రీనివాస్, రాకేష్ మరియు మహిళా ప్రతినిధులు లత, పద్మ, ఉమా, లావణ్య, కనకమ్మ లతో పాటు బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులకు వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని వినిపించారు.


# హైదరాబాద్

## 15 కోట్ల విలువైన పార్క్ స్థలం ఆక్రమణకు గురి అవుతుంది

**చర్యలు తీసుకోండి**

**జనం కోసం స్వచ్ఛంద సంస్థ హైడ్రాకు వినతి**







**శేరిలింగంపల్లి, జూన్ 11 (వార్తాప్రభ):** దీప్తి శ్రీనగర్ కాలనీలోని 9,752 గజాల పార్కు స్థలంలో సుమారు 1,000 గజాలను క్రికెట్ నెట్ కోర్టు పేరుతో ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తూ జనం కోసం స్వచ్ఛంద సంస్థ హైడ్రాకు ఫిర్యాదు చేసింది. సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగం రాజశేఖర్ గురువారం హైడ్రా ప్రధాన కార్యాలయంలో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. దాదాపు రూ.15 కోట్ల విలువైన పార్కు స్థలం ఆక్రమణకు గురవుతోందని వారు పేర్కొన్నారు. పార్కు స్థలాల్లో నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని తెలిపారు. ఆక్రమణలను వెంటనే తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రామగుండంలో ఉచిత మెగా కోచింగ్!!

**ఫీజుల భారం లేకుండా.. ఎమ్మెల్యే, మేయర్ల అద్భుత వరం**

**పిజెఆర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో... నిపుణులచే శిక్షణ**

**జూన్ 25 లోపు దరఖాస్తు చేసుకోండి.. మీ ఉద్యోగ కలలను సాకారం చేసుకోండి**

**మీడియా సమావేశంలో మేయర్ మహంకాళి స్వామి పిలుపు**



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనే ధ్యేయంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక సహకారంతో, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆధ్వర్యంలో నగర నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ విద్యాసంస్థ 'పిజెఆర్ కోచింగ్ సెంటర్' అధినేత జగదీశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో అత్యుత్తమ సబ్జెక్ట్ నిపుణులచే ఈ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో భారీగా ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకోలేని మధ్యతరగతి, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మోడర్న్ పద్ధతుల్లో ఈ శిక్షణా తరగతులను డిజైన్ చేశారు. కానిస్టేబుల్, వీఆర్ఏ, వీఆర్వో, ఆర్.ఆర్.బి., టెట్ వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ ఉచిత శిక్షణ ఎంతో ఉపయోగపడనుంది. కన్నవారి కలలను సాకారం చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా శ్రమిస్తున్న ప్రతి ఒక్క ప్రతిభావంతుడైన నిరుద్యోగికి ఈ కార్యక్రమం ఒక ఆశాదీపంగా నిలవనుంది. ఈ ఉచిత కోచింగ్ శిక్షణ పొందగోరు అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్ 12వ తేదీ నుండి జూన్ 25వ తేదీ లోపు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరడమైనది. నిరుద్యోగ యువత ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత ఉద్యోగాల సాధనలో భాగస్వాములు కావాలని స్థానిక మేయర్ మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు.

# రాజీవ్ గృహకల్ప చిరు వ్యాపారుల అంగళ్లను తొలగించవద్దు

- ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నపం
- పద్దెనిమిది ఏళ్లుగా సాగుతున్న వ్యాపారాలు..
- ప్రత్యామ్నాయం లేకుండా తొలగిస్తే వందలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం
- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ప్రాంతీయ అధికారికి వినతిపత్రాలు సమర్పించిన సంక్షేమ సంఘం



**కుత్బుల్లాపూర్, జూన్ 11, (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట విభాగం (డివిజన్) పరిధిలోని రాజీవ్ గృహకల్ప నివాస సముదాయంలో పేదలు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్నచిన్న అంగళ్లను (షాపులను) ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా తొలగించవద్దని ఆర్జీకే సంక్షేమ సంఘం నాయకులు, వ్యాపారులు బుధవారం నాడు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ. వివేకానంద్‌తో పాటు నగరపాలక సంస్థ ప్రాంతీయ అధికారికి (జోనల్ కమిషనర్) వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం ప్రతినిధులు, బాధితులు మాట్లాడుతూ.. రాజీవ్ గృహకల్ప సముదాయంలో గత పద్దెనిమిది సంవత్సరాలుగా సుమారు వెయ్యి ఏడువందల డెబ్బై తొమ్మిది కుటుంబాలు, దాదాపు ఏడు వేల మంది జనాభా నివసిస్తున్నారని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున జనాభా నివసిస్తున్నప్పటికీ, ఈ ప్రాంతంలో నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయడానికి ఎలాంటి పెద్ద వ్యాపార సముదాయాలు (షాపింగ్ కాంప్లెక్స్) లేవన్నారు. దీనివల్ల స్థానికులు చిన్న వస్తువు కావాలన్నా కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే వెనుకబడిన, దళిత, గిరిజన మరియు మైనారిటీ వర్గాలకు చెందిన పలువురు నిరుపేదలు తమ కుటుంబ పోషణ కోసం గత పద్దెనిమిది ఏళ్లుగా ఇక్కడ చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు సాగిస్తున్నారని వివరించారు. ఇలాంటి తరుణంలో మహానగర పాలక సంస్థ అధికారులు ఇటీవల అక్కడికి వచ్చి.. మూడు రోజుల్లోగా వ్యాపారులు తమ అంగళ్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో ప్రభుత్వ భారీ యంత్రాల (జెసిబి) సహాయంతో కూల్చివేస్తామని హెచ్చరించడంపై వ్యాపార వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఎలాంటి ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఉన్నపళంగా ఈ దుకాణాలను తొలగిస్తే, వీటిపైనే ఆధారపడి బతుకుతున్న వందలాది నిరుపేద కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడతాయని కన్నీరుమున్నీరయ్యారు. తమ పొట్ట కొట్టకుండా, కుటుంబాల జీవనాధారమైన ఈ అంగళ్లను యథావిధిగా కొనసాగించుకునే అవకాశం కల్పించి న్యాయం చేయాలని వారు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను, ఉన్నతాధికారులను వేడుకున్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పేదలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో చిరు వ్యాపారులు మరియు బాధితులు పాల్గొన్నారు.

## హేమాద్రి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి.

**నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి.**



**కీసర, నాగారం, జూన్ 11:(వార్తా ప్రభ)** రాంపల్లి దాయరా అంజిరెడ్డి పిలుపు మేరకు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి హేమాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తో పాటు హాజరైన నాయకులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందాడి హనుమంతరెడ్డి, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, గోదుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, మాజీ సర్పంచులు వెలుపుల శ్రీనివాస్, గురుగుల ఆండాలు మల్లేశ్, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోక బాలస్వామి, కందాడి శివరాం రెడ్డి, చీర శేఖర్, పంగ సంతోష్, పొట్ట పరమేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.

## సరూర్‌నగర్ చెరువు వద్ద ఎస్టీపీ పనుల పరిశీలన.

**- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్/ వార్తప్రభ( జూన్11):** సరూర్‌నగర్ చెరువు వద్ద 10 ఎమ్.ఎల్.డి ఎస్టీపీ ప్లాంట్ పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. 18 నెలల్లో పూర్తికానున్న ఈ ప్లాంట్ వద్ద సోలార్ ప్యానల్స్ పెడితే కరెంట్ బిల్లు తగ్గుతుందని ఆయన సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన ఈ ప్రాజెక్టులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టడం పట్ల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, అధికారులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తాగునీటి కష్టాలు తీర్చకుంటే ఉద్యమం తప్పదు

**జలమండలి కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**జలమండలి ఉప ప్రధాన నిర్వాహణాధికారి (డి.జి.ఎం.) కి వినతిపత్రం సమర్పణ**



**జీడిమెట్ల, జూన్ 11, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 131 మరియు 132 విభాగాల (డివిజన్లు) పరిధిలో గత కొంతకాలంగా నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారంటూ జలమండలి (వాటర్ బోర్డ్) కార్యాలయాన్ని కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ముట్టడించారు. ప్రజల దాహార్తిని తీర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుకు నిరసనగా కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి, జలమండలి అధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పలు కాలనీలలో కనీసం తాగడానికి కూడా నీళ్లు రాక నిరుపేదలు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. నీటి సరఫరా వేళల్లో తీవ్ర వ్యత్యాసాలు ఉండటమే కాకుండా, కొన్ని ప్రాంతాలకు అసలు నీళ్లే రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలమండలి ఉప ప్రధాన నిర్వాహణాధికారి (డి.జి.ఎం.) ని కలిసి కాలనీల వారీగా ఉన్న సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కాలనీలలో తూతూమంత్రంగా కాకుండా, సరిపడా పరిమాణంలో తాగునీటిని సరఫరా చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు, మహిళలు, యువజన విభాగం ప్రతినిధులు మరియు రెండు విభాగాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులకు తమ నిరసనను తెలియజేశారు.

## కడ్తాల్‌లో ఘనంగా కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ !

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**ఎల్బీనగర్/జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కడ్తాల్ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు చెందిన సుమారు 200 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద, మధ్యతరగతి వర్గాలకు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తప్పకుండా అందజేస్తామని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏపీ ఎఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువుల విక్రయించాలి

**-జి.కొండూరులో మనగ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**



**జి.కొండూరు జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రైతులకు అవసరమైన ఎరువులను ఏపి ఎఐఎంఎస్ యాప్ ద్వారానే విక్రయించాలని, రైతుల అవసరాలకు అనుగు ణంగా సకాలంలో ఎరువులను సరఫరా చేయా లని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల కేంద్రంలోని ఆత్కూరు రోడ్డులో ఉన్న మనగ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయాల నమోదు పుస్తకా లు, స్టాక్ రిజిస్టర్లు, రైతులకు జారీ చేస్తున్న బిల్లు లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను పారదర్శకంగా, సమర్థవంతంగా సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏపీఏఐఎంఎస్ యాప్‌ను తీసుకువచ్చిందన్నా రు. ఈ నెల 8వ తేదీ నుంచి యాప్ అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. గత ఏడాది ఖరీఫ్ పంట నమోదును ఏపీఏఐఎంఎస్ యాప్‌తో అనుసంధానం చేయడం జరిగిందని, ఎరువుల అమ్మకదారులు యాప్‌లో లాగిన్ అయి రైతు ఆధార్ నంబర్‌ను నమోదు చేయాల ని, అనంతరం రైతు మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ని నమోదు చేసిన తర్వాత రైతుకు సంబంధించిన భూమి, పంట వివరాలు యాప్‌లో నమోదై ఉంటాయన్నారు. రైతు సాగు చేస్తున్న పంట అవసరాలకు అనుగుణంగా మొదటి, రెండో, మూడో విడతలుగా ఎరువులను సరఫరా చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి డోస్‌కు తదుపరి డోస్ మధ్య కనీసం 20 రోజుల వ్యవధి ఉండేలా ఎరువుల పంపిణీ చేయాలని సూచించారు. ఎరువుల విక్రయాలు తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారానే జరగాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను పాటించకుండా వ్యవహరించినట్లయితే సంబంధిత అమ్మకదారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, పారదర్శకంగా అందేలా ప్రతి ఎరువుల అమ్మకం దారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల న్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా డీలర్లు చర్యలు తీసుకోవాల ని ఆదేశించారు. ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు జారీ చేయాలని, ఎరువుల ధరల పట్టికను దుకాణంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఎరువుల నిల్వల వివరాలు, విక్రయాల సమాచారం, అందుబాటులో ఉన్న రకాల గురించి రైతులకు అవగాహన కల్పించా లని కలెక్టర్ తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా తగిన నిల్వలను నిర్వహిస్తూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీలర్లకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాలపై నిరంతర తనిఖీలు నిర్వహించి నిబంధనల అమలును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎరువుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎరువుల పంపిణీకి సంబంధించి ప్రతి లెక్కా చాలా పక్కాగా ఉండాలని, ఎక్కడ ఎలాంటి ఫిర్యాధులు రానీయరాదన్నారు. ఎరువుల వివరాలు వాటి ధరలు, ఇప్పటి వరకు జరిగిన అమ్మకాల వివరాలను నోటీస్ బోర్డు నందు తప్పని సరిగా పొందుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులను సరైన విధంగా వినియోగించాలని, అవసరానికి మించి తీసుకోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువులను అధిక ధరలకు అమ్మడం, ఇతర ప్రయోజనాలకు మళ్ళించడం వంటి వాటివి తారసపడితే వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## సరూర్‌నగర్ చెరువు వద్ద ఎస్టీపీ పనుల పరిశీలన.

**- పార్టీలోకి ఆహ్వానించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**ఎల్బీనగర్/ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)1):** సరూర్‌నగర్ చెరువు వద్ద 10 ఎమ్.ఎల్.డి ఎస్టీపీ ప్లాంట్ పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. 18 నెలల్లో పూర్తికానున్న ఈ ప్లాంట్ వద్ద సోలార్ ప్యానల్స్ పెడితే కరెంట్ బిల్లు తగ్గుతుందని ఆయన సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన ఈ ప్రాజెక్టులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టడం పట్ల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, అధికారులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ రాజర్షి షాను కలిసిన వ్యవసాయ శాఖ అధికారి.

**అదిలాబాద్ జూన్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి).** గురువారం రోజు నూతన జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా బి.రవీందర్ సింగ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు